


# నవభూమి

జిల్లా అనుబంధం

23 అక్టోబర్,2024 బుధవారం | పేజీలు:5

www.epaper.navabhoomi.in


## సీఎం చంద్రబాబు అధ్యక్షతన

# కేబినెట్ భేటీ నేడు



**అమరావతి-నవభూమిబ్యూరో:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఉదయం 11 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో కీలకమైన వివిధ ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందుకు ప్రతిపాదన రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అలాగే దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం.

మరో సంక్షేమ పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనుంది. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం.. దీపావళి కానుకగా దీపం పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ నెల 31వ తేదీ నుంచి ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తారు. గ్యాస్ సిలిండర్ రిటైల్ మార్కెట్ ధర రూ.876. కాగా కేంద్ర ప్రభుత్వం ప్రతి సిలిండర్ కు రూ.25 సబ్సిడీ ఇస్తుండగా ప్రస్తుతం ప్రతి సిండర్ ధర రూ.851గా ఉంది. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ వల్ల ప్రభుత్వంపై రూ.2 వేల 684 కోట్ల అదనపు భారం పడుతుంది. అదే ఐదేళ్ళకు కలిపి రూ.13వేల 423 కోట్ల అదనపు భారం అవుతుంది.

అలాగే కేబినెట్‌లో ఉచిత ఇసుక పాలసీ అమలుపై చర్చ జరగనుంది. గత కేబినెట్‌లో ఇసుక విషయంలో సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కేబినెట్ నాటికి పరిస్థితిలో మార్పు రావాలని.. ఎక్కడ ఇసుక దొరకడం లేదు... రేట్ ఎక్కువ అనే మాట వినపడకూడదని ఆదేశాలు ఇచ్చారు. ఇసుక పాలసీ లక్ష్యం నెరవేరి తీరాలని గత కేబినెట్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఘాటుగా చెప్పారు.

కాగా రైతులకు మరింత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్‌లను అందించాలని తయారీదారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. ఒకే దఫాలో ఎరువులు, క్రిమిసంహారక మందులు పిచికారీతో పాటు పైరు ఎదుగుదలను పరీక్షించేలా డ్రోన్‌ల సాంకేతిక పరిజ్ఞానం పెంచాలన్నారు. దీనివల్ల రైతులకు ఖర్చు తగ్గుతుందని చెప్పారు. మంగళగిరిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో మంగళవారం అమరావతి డ్రోన్ సమ్మిట్ జరిగింది. ఈ సమ్మిట్ ప్రాంగణంలో 50 డ్రోన్ స్టాళ్లను ఏర్పాటు చేశారు. 500 కిలోల బరువును మెసుకెళ్లే శక్తివంతమైన డ్రోన్‌తో పాటు.. 250 గ్రాములను మోయగలిగే చిన్న డ్రోన్‌లను కూడా ప్రదర్శనకు ఉంచారు. వీటిలో ఎక్కువగా వ్యవసాయానికి ఉపయోగపడేవే ఉన్నాయి. ఈ స్టాళ్లను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుతో కలసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దాదాపు గంటన్నర పాటు పరిశీలించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి అక్కడి ప్రతినిధులతో రెండేసి నిమిషాలుపైగా మాట్లాడారు. డ్రోన్ ఎలా పని చేస్తుందో ఆరా తీశారు. ఈ డ్రోన్లు రైతులకు ఎలా సేవలందిస్తాయో అడిగి తెలుసుకున్నారు. 500 కిలోలు మోసుకెళ్లగలిగే డ్రోన్ పనితీరును ప్రత్యేకంగా పరిశీలించారు. పౌర సేవలు, వ్యవసాయం,రహదారులపై విశ్లేషణ, ప్రజారోగ్యం, మునిసిపల్ కాలువల తీరు, పేరుకున్న చెత్త పరిశీలన, ప్రాజెక్టుల పని తీరు, రౌడీ షీటర్లు, రోడ్లపై తాగి వాహనాలు నడిపేవారు, మహిళలపై అసభ్యంగా ప్రవర్తించేవారు ఇలా పలు సేవల్లో డ్రోన్‌లను వినియోగించే వీలుందని చంద్రబాబు చెప్పారు.

## ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన

# విజయమ్మ



**కొరిశపాడు, అక్టోబర్ 22 ( నవభూమి )** కొరిశపాడు గ్రామంలో ప్రాథమిక వైద్యశాలను మంగళవారం జిల్లా ఆరోగ్యశాఖ అధికారిణి విజయమ్మ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రికార్డులను ఆమె పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలు గురించి ఆమె డాక్టర్ అక్షిత, రాజశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు. నూతన ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణం గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందిస్తున్న సేవల పట్ల విజయమ్మ సంతృప్తి వ్యక్తం చేశారు. ఇలానే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని సూచించారు. వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె పేర్కొన్నారు.

# కరువు సీమలో కుండపోత

- అనంత, సత్యసాయి జిల్లాలను ముంచెత్తిన వాన
- నీట మునిగిన పలు కాలనీలు.. దెబ్బతిన్న పంటలు

**అనంతపురం-నవభూమిబ్యూరో:** అనంతపురం, శ్రీసత్య సాయి జిల్లాల్లో సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కుండపోత వర్షం కురిసింది. నదులు, కాలువలు పొంగిపొర్లుతుండటంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. రాప్తాడు మండలం బండమీదపల్లి చెరువు పొంగిపొర్లడంతోపాటు కనగానపల్లి చెరువుకు గండిపడటంతో వరద నీరు అనంతపురం జిల్లాకేంద్రాన్ని తాకింది. పండమేరు ఉగ్రరూపం దాల్చి అనంతపురం రూరల్ మండలంలోని పలు ప్రాంతాలను ముంచేసింది. అటవీ శాఖ వనమిత్ర వెనుక భాగంలో గుడిసెలు నీట మునిగాయి. పలు కాలనీల్లోని గుడిసెలు, ఆటోలు, ద్విచక్రవాహనాలు కొట్టుకుపోయాయి. భారీగా ఆస్తి నష్టం జరిగింది. కనగానపల్లి మండలంలో రికార్డు స్థాయిలో 198.2 మి.మీ. వర్షపాతం నమోదైంది. అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి నీట మునిగిన కాలనీలలో చిక్కుకుపోయిన ప్రజలను రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖ అధికారులు పునరావాస కేంద్రాలకు తరలించారు. రాప్తాడు మండలం బండమీదపల్లి చెరువు నిండి మరువ పారుతోంది.

వంద ఎకరాలలో చీనీ చెట్లు, వరి పంటకు నష్టం వాటిల్లింది. బండమీదపల్లిలో సల్లాపురమ్మ ఆలయ పూజారి నారాయణప్పకు చెందిన 80 గొర్రెలు నీట మునిగి చనిపోయాయి. ముక్తాపురం చెరువు మరువ పొంగి పొర్లడంతో బెంగళూరు-హైదరాబాద్ జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించాయి. అనంతపురం జిల్లాలో 370 హెక్టార్లల్లో రూ.2.32 కోట్ల విలువైన పంటలు దెబ్బతిన్నాయి. అనంతపురంలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరయ్యేందుకు సినీనటుడు అక్కినేని నాగార్జున మంగళవారం ప్రత్యేక విమానంలో పుట్టపర్తి విమానాశ్రయానికి వచ్చారు. వంగపేరు ఉధృతి కారణంగా ఆయన దారి మళ్లి.. పెనుకొండ జాతీయ రహదారి మీదుగా అనంతపురానికి చేరుకున్నారు.

**తుంగభద్రకు వరద పోటు**

కర్ణాటకలోని హొస్పేట్ వద్ద ఉన్న తుంగభద్ర జలాశయానికి వరద ఉధృతి పెరిగింది. మంగళవారం 23 క్రస్టుగేట్లను ఎత్తి 1.05లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 1,633 అడుగులు కాగా, ప్రస్తుతం 1631.92 అడుగుల వరకు నీరు చేరింది. నీటినిల్వ సామర్థ్యం 105.788 టీఎంసీలు కాగా, 101.461 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎగువ నుంచి జలాశయానికి 1,12,136 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.



## పల్లె పండుగతో ఊరూ వాడా అభివృద్ధి జాతర ఎమ్మెల్యే ఆనందరావు





**ఉప్పలగుప్తం (నవభూమి)** పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో ఊరూ వాడా జాతరలా సాగుతుంది.ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి, సరిపల్లి, గోపవరం, కూనవరం గ్రామాల్లో మంగళవారం జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ పల్లె గ్రామంలో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతేనే జరుగుతుందని కోరారు అదేవిధంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గ్రామాలపై దృష్టి పెట్టడం మన రాష్ట్రానికి అదృష్టం అని కొనియాడారు ఈ కార్యక్రమంలో చల్లపల్లి గ్రామ సర్పంచ్ ఇసుక పట్లజయమణి రఘుబాబు, కూనవరం సర్పంచ్ వాకపల్లి ఈశ్వరి సత్యనారాయణ, టిడిపి సీనియర్ నాయకులు నిమ్మకాయ చెల్లయ్య నాయుడు, అంబేద్కర్ రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు దేశం శెట్టి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువత అధ్యక్షులు గొలకోటి చిన్న, బుసి బుచ్చి దొర, సుంకర చిన్నబ్బాయి, దంగేటి బాబులు, పోలిశెట్టి శివాజీ, తంగేటి రవీంద్రనాథ్ గొలకోటి రాంబాబు,గొలకోటి కామరాజు, మత్స్యకారుల కోనసీమ అధ్యక్షులు లంకె భీమరాజు, పండు వెంకటేశ్వరరావు ఆకుల బుజ్జి,కొంపట్ల రమేష్, నిమ్మకాయల రాజు, మరియు కుటమి నాయకులుతదితరులు పాల్గొన్నారు

## టిడిపి జనసేన స్థూపాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందరావు

**ఉప్పలగుప్తం ( నవభూమి)** ఉప్పలగుప్తం మండలం సరిపల్లి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన జనసేన, తెలుగుదేశం పార్టీ జెండా స్తూపాలను స్థానిక ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు, జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఇసుకపట్ల రఘుబాబు,అయితాబతుల ఉమ, అరిగెల నానాజీ,ఆకుల సూర్యనారాయణ మూర్తి,ఏడిద శ్రీను, లింగోలు పండు, చిక్కం సుధా,ఆకుల బుజ్జి, ఆర్డియస్ ప్రసాద్, కొప్పుల మానస,గెడ్డం చినబాబు, సాకా రాంబాబు,గెడ్డం సత్య నారాయణ, కంఠంశెట్టి చిన్ని,చవటపల్లి సత్యనారాయణ, చవటపల్లి శ్రీను, చవటపల్లి జ్యోతిబాబు, దంగేటి బాబులు, సుంకర అబ్బాయి, కుంపట్ల రమేష్,గుండుమోగుల శ్రీను, జిన్నూరి వాసు, గుత్తాల బోస్, సలాది నాగరాజు, మంచెం బాలకృష్ణ, బండారు వెంకన్నబాబు,ఆకుల శ్రీను,నిమ్మకాయల సాయి తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వైసిపి బూత్ కన్వీనర్ కంఠంశెట్టి వీరవెంకట సత్యనారాయణ కల్వకొలను తాతాజీ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు



### రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలు

# సిద్ధం చేయండి

- వ్యవసాయ అనుబంధశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్
- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్



**నెల్లూరు,అక్టోబర్ 22,(నవభూమి)::** వ్యవసాయ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో వ్యవసాయ అనుబంధ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో వ్యవసాయ సీజన్ ప్రారంభం కానున్నందున రైతులకు అవసరమైన ఎరువులు,విత్తనాలు పురుగుమందులు కొరత లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.జిల్లాలో రైతుల భూములకు సంబంధించి మట్టి నమూనా పరీక్షలు చేపట్టాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులు పండించే పంటలకు సంబంధించి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇతర కంపెనీలతో అనుసంధానం చేసుకుని వారికి చేరువ చేయాలని ఆయన చెప్పారు.జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యాల మేరకు రైతుల భూములకు సంబంధించి ఈక్రాప్ నమోదు చేయాలని ఆయన అధికారులు ఆదేశించారు.జిల్లాలో ప్రధానమంత్రి కిసాన్ పథకం క్రింద రైతులను రిజిస్ట్రేషన్ చేసి వారికి అవసరమైన ఇన్ ఫుట్ సబ్సిడీని పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

జిల్లాలో అర్హత కలిగిన రైతులందరికీ క్రాప్ కల్టివేషన్ గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉద్యానవన పంటలు ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులు ఆదేశించారు.ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు ఉద్యానవన పంటలు సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఉద్యానవన పంటలను నిల్వ చేసుకోవడానికి కలెక్షన్ సెంటర్లను,రైపనింగ్ సెంటర్లను మంజూరు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో ప్రభుత్వం ఇచ్చిన లక్ష్యం మేరకు పశువుల షెడ్లను మంజూరు చేయాలని ఆయన అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి సత్యవాణి,పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ నాయక్,జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనిత,తదితరులు పాల్గొన్నారు.

### బీమా పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు

# బ్యాంకర్లు కృషి చేయాలి

- జిల్లాస్థాయి బ్యాంకర్లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్
- నెల్లూరు జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్



**నెల్లూరు,అక్టోబర్ 22,(నవభూమి)::** కేంద్ర ప్రభుత్వం పేదల భద్రత కోసం అమలుచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,జీవనజ్యోతి బీమా పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఒ ఆనంద్ అన్నారు.మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం సామాన్య ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు అమలుచేస్తున్న ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా వంటి జన సురక్ష బీమా పథకాలపై గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 15వ తేదీ వరకు ఈ అవగాహన సదస్సులను ముమ్మరంగా నిర్వహించాలన్నారు. అన్ని బ్యాంకుల పరిధిలో ఖాతాదారులకు ఈ పథకాలు అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు, వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బంది ఈ సమాచారాన్ని అందరికి తెలియజేసి సదస్సులకు వచ్చేలా చూడాలన్నారు. ఈ సదస్సుల్లో ఖాతాదారుల పేర్లను నమోదు చేసి అర్హులందరికి ప్రధానమంత్రి బీమా పథకాల ప్రయోజనాన్ని అందించేందుకు బ్యాంకర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.మెప్మా పిడి, జిల్లా పంచాయతీ అధికారి ఈ కార్యక్రమాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. అలాగే ఈ సదస్సులకు వచ్చేవారిలో మత్స్యకారులను ఎంపిక చేసి వారికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని సూచించారు.లీడ్ డిస్ట్రిక్ బ్యాంకు మేనేజర్ శ్రీకాంత్ ప్రదీప్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్షబీమాకు సంవత్సరానికి రూ.20లు చెల్లిస్తే 2లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమాకు సంవత్సరానికి రూ.436 చెల్లిస్తే 18ఏళ్ల నుంచి 50ఏళ్ల లోపు ఎటువంటి మరణం సంభవించినా రూ.2లక్షలు కేంద్రప్రభుత్వం ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించనున్నట్లు వివరించారు. బ్యాంకర్లందరూ కూడా సమష్టిగా పనిచేసి ఈ పథకాలను సామాన్యులకు చేరువ చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్‌రెడ్డి, మెప్మా పిడి రవీంద్ర, మత్స్యశాఖ జెడి నాగేశ్వరరావు, వివిధశాఖల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు



# ప్రజాదర్బార్‌కు వెల్లువెత్తిన ప్రజా సమస్యలు

### అన్ని సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి



**ఎమ్మిగనూరు, అక్టోబర్ 22 (నవభూమి):** ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి, చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమం అనూహ్య స్పందనతో కొనసాగింది. ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలో నందవరం మండల పంచాయతీ కార్యాలయం నందు ప్రజల సమస్యలు పరిష్కరించడానికి ప్రజాదర్బార్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మిగనూరు శాసనసభ సభ్యులు డా బీవీ జయనాగేశ్వర రెడ్డి తెలిపారు.నందవరం మండల కేంద్రంలో పంచాయితీ కార్యాలయ ఆవరణము నందు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి దాదాపుగా 330 మంది నుండి వివిధ రకాల సమస్యలను సంబంధించిన వినుతులను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల ప్రజాదర్బార్ ను నిర్వహిస్తామని,ప్రజల నుండి దరఖాస్తులు తీసుకొని వాటి పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తామని తెలిపారు.ప్రజల నుండి పింఛన్లు,ఇంటి నిర్మాణం మంజూరు కొరకు,రేషన్ కార్డులు, త్రాగునీటి సమస్య, ఇళ్ల స్థలాలు ,భూ సమస్యలు మరియు వివిధ రకాల సమస్యలు వినతులు వచ్చాయని అన్నారు.మీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, ముగతి ఈరన్న గౌడ్, మాధవరావు దేశాయ్, రాజారావు దేశాయ్, రైస్ మిల్ నారాయణరెడ్డి, వెంకట్రాంరెడ్డి, కాసిం వలి, గోపాల్, వీరేష్, ముగతి భార్గవ్ యాదవ్, జగన్నాథ్ రెడ్డి, హలహర్వి దావీదు,మండల అధికారులు, ఎంపీడీవో పుల్లయ్య,ఏపీఎం రాఘవేంద్ర,నాయకులు, కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి పంచాయితీ ప్రెసిడెంట్లు , వార్డ్ మెంబర్లు రుణపడి ఉండాలి

### రొబ్బా మహేష్

**మాడుగుల అక్టోబర్ నవభూమి** సిఎం చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కి రుణపడి ఉండాలి ఆంధ్రప్రదేశ్లో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత సిఎం శ్రీ చంద్రబాబు నాయుడు మరియు డిప్యూటీ సీఎం పంచాయతీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కి రాష్ట్రంలో ఉన్న ప్రతి పంచాయతీ ప్రెసిడెంట్లు , వార్డ్ మెంబర్లు రుణపడి ఉండాలి అని ఉమ్మడి విశాఖ జిల్లా సంయుక్త కార్యదర్శి రొబ్బా మహేష్ అన్నారు.రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పంచాయితీ రాజ్ శాఖ మంత్రి వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ పంచాయితీ నిధులు మంజూరు చేయడం జరిగింది. 2019 నుండి 2024 వరకు ఉన్న వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏ ఒక్క పంచాయతీకి ఒక రూపాయి నిధులు మంజూరు చేయలేదు.2024 లో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన మూడు నెలల్లోనే ఆంధ్రప్రదేశ్ లో ఉన్న సుమారు 13,325 పంచాయతీ లకి నిధులు మంజూరు చేయడం జరిగింది.ఈ యొక్క నిధులు పంచాయితీలో ఉన్న ప్రతి వార్డ్ మెంబర్ కి వారి యొక్క వార్డుల్లో సి సి రోడ్ల నిర్మాణం పెట్టడం , నిధులు ఉపయోగించడం జరిగింది.ప్రతి పంచాయితీలు అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ దృఢ సంకల్పం తో వెళ్తున్నారు.కావున పంచాయతీ ప్రెసిడెంట్లు వార్డ్ మెంబర్లు, పంచాయతీల అభివృద్ధికి పని చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.




## వైసీపీ షాక్.. టీడీపీలో చేరిన

# వైసీపీ కౌన్సిలర్లు, నాయకులు

◆ **ఎమ్మెల్యే బీవీ సమక్షంలో చేరిన వైసీపీ నేతలు**





**ఎమ్మిగనూరు, అక్టోబర్ 22 (నవభూమి):** కూటమి అంటే అభివృద్ధి.. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని ఆశించి మంగళవారం వైసీపీ కౌన్సిలర్లు టిడిపిలో చేరారు. చేరిన వారికి సాధారణంగా పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆహ్వానించారు.ఎమ్మిగనూరు మున్సిపల్ వైసీపీ కౌన్సిలర్లు సరోజ, వహిద్, స్వాతి, వైసీపీ మరియు సోషల్ మీడియా నాయకులు మన్సూర్ బాషా, జహీర్, వినయ్ లతో మాజీ కౌన్సిలర్ వహబ్ పాటు తదితరులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి కౌన్సిలర్లు పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. గత ఐదేళ్ల నుండి టిడిపి పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలు ఉన్నారని, వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా పార్టీలో మోసం చేయాలని మోసపూరిత డ్రామాలు చేసిన వ్యక్తులు కూడా ఉన్నారని తెలిపారు. వైసీపీలో కౌన్సిలర్లు వారి వారి వార్డులో ఒక వైపు కూడా వేసుకోలేని పరిస్థితి వచ్చిందన్నారు. కనీసం ఒక వ్యక్తికి సహాయం చేసిన పాపనా పోలేదన్నారు. ఆఖరికి స్థానిక సంస్థల నిధులు కూడా మాజీ సీఎం జగన్ గందరగోళ పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి కష్టపడిన నిజాయితీ కార్యకర్తలకు బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ఏరోజు మర్చిపోడని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి అజెండాతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వార్డుల్లో అభివృద్ధి చేసుకోలేక పోయారని, కౌన్సిలర్లు వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తాను నెరవేరుస్తానని ఎమ్మెల్యే బీవీ స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారి పార్టీ అభ్యున్నతికి, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విదంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో వార్డులో ఎటువంటి అభివృద్ధి చేసుకోలేక పోయారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేప నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రతపై

# అవగాహన పెంచాలి : ఏఓ భాస్కర్



**పెద్దపంజాణి నవభూమి అక్టోబర్ 23** పెద్దపంజాణి మండల కేంద్ర పరిధిలోని బసవరాజు కండ్రిగ గ్రామంలో వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన పెంపొందించాలని ఏఓ భాస్కర్ అన్నారు. మండలంలోని బసవరాజుకండ్రిగలో సుందరమ్మ (45), మనస్వి (2) ఇద్దరికి డెంగ్యూ జ్వరం రావడంతో అందరూ అప్రమత్తం అయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని బసవరాజుకండ్రిగలో పర్యటించారు. రాయలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సహకారంతో ఇంటింటికి వెళ్లి జ్వరాలు ఉన్నాయా అని ఆరా తీశారు. అలాగే డెంగ్యూ జ్వరంతో ఉన్న వారి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వల్లో లార్వాలను పరిశీలించారు. సర్పంచ్ రమేష్ బాబు పారిశుద్ధ్య పనులు చేయించి, మలాతిన్ మందును గ్రామంలో పిచికారి చేయించారు. అలాగే మంచినీటి ట్యాంకును శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో ఎవరికైనా జ్వరాలు వ్యాపిస్తే ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే మెరుగైన వైద్య చికిత్సలు అందుతున్నాయని, అలాకాకుండా ఆర్.ఎం.పి, పిఎంపిల వద్దకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవడంతో పాటు జ్వరాలు కూడా తగ్గు ముఖం కాకపోగా, డెంగ్యూ లక్షణాలు ఉన్నాయంటూ కొంతమంది ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే వైద్య చికిత్సలు నిర్వహించుకోవాలని, అవసరమైతే టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా జ్వరాలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగానే నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవచ్చు అని తద్వారా నాణ్యమైన వైద్య చికిత్సలు పొందవచ్చని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా వర్షాకాల పరిస్థితుల్లో ఇళ్ల సమీపాన వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలన్నారు. వారానికి ఒకరోజు తప్పక డ్రై డే పాటించాలని సూచించారు. అలాగే ఇళ్లలోకి దోమలు రాకుండా దోమతెరలు వాడడం, కిటికీలకు మెష్ లు ఏర్పాటు చేసుకోవడం, వేపాకు పొగ వేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి సుజాత, మలేరియా సబ్ యూనిట్ అధికారి గంగయ్య, ఎంపీహెచ్ఓ శ్రీనివాసులు, ఎంఆర్పీ సుధాకర్, పీహెచ్ఎన్ శమంతకమణి, హెల్త్ అసిస్టెంట్ రవి, ఏఎన్ఎం సుజాత, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వనజ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## కొత్తపేటలో కల్తీ పెట్రోలు - వాహనదారులు గగ్గోలు




**కొత్తపేట నవభూమి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో కొన్ని బంకుల్లో విచ్చలవిడిగా పెట్రోల్ కల్తీ జరుగుతుందని వవాహనదారులు గగ్గోలు పెడుతున్నారు. పెట్రోల్ కు అధికశాతం కిరోసిన్ కలిపి అమ్మేస్తు ప్రజల జేబులకు చిల్లు పెడుతున్నారు. కొంతమంది వాహనదారులు కిరోసిన్ వాసన వస్తుంది, ఇది అసలు పెట్రోలేనా అని అడిగితే , ఎక్కువ మాట్లాడవద్దని బెదిరిస్తున్నారంటూ వాహనదారులు వాపోతున్నారు. ఈ నియోజకవర్గంలో చాలా బంకుల్లో రీడింగ్ కి దొంగ సెన్సార్ లు అమర్చడం వల్ల అధికారులు గతంలో వాటిని సీజ్ చేశారు అయినా వారి ప్రవర్తనలో ఏమాత్రం మార్పు రాలేదు. ఇక్కడ పెట్రోల్ కొట్టించుకున్న కొన్ని బైకుల్లోకి నీరు రావడంతో ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితిలో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.నాసిరకం పెట్రోల్ వాడకం వల్ల వాహనాలు చెడిపోతున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు బంక్ ల యాజమాన్యాలు పెట్రోల్ బంకుల్లో ప్రథమ చికిత్స కిట్లు, టాయిలెట్స్, ఎయిర్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ప్రజల అసౌకర్యాన్ని కలిగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ పెట్రోల్ బంకుల్లో తనిఖీలు నిర్వహించి, క్వాలిటీ పెట్రోల్ అందేలా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో కొమరం భీం 123 వ జయంతిని ఘనంగా నిర్వహించారు

**కూనవరం నవభూమి న్యూస్ :** స్వాతంత్ర్య సమర యోధులు, ఆదివాసీ హక్కుల పోరాట యోధులు, ఆదివాసి ముద్దు బిడ్డా, ఆదివాసీల తరుపున జల్, జంగిల్, జమీన్ కోసం అలుపెరుగని పోరాటం చేసి అమరుడైన వీరుడు కొమరం భీం 123 వ జయంతిని ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించండ జరిగింది, అనంతరం నాయకులు మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతాలలో ఆదివాసి హక్కులను చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వాలు వైఖరి సక్రమంగా లేదని, కాపాడాల్సిన బాధ్యత ఉండి కూడా నిమ్మకు నీరెత్తనట్టు ఉంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎవరో చెస్తారు అని ఎదురు చూడటం కన్నా మనకు రాజ్యాంగ బద్దంగా రావాల్సిన మన హక్కులు చట్టాల కోసం మనమే పోరాటం చేయాలని పిలుపు నీచ్చారు. ఇప్పటికే ఏజెన్సీ లో ఉన్న ఖనిజ వనరులు, వ్యాపారం ,మొత్తం దోపిడీకి గురవుతున్నా, మనం ఇంకా అలాగే చూస్తు ఉంటే అన్ని రకాలుగా దోపిడీకి నష్టపోతము అని తెలిపారు. ఇకనైనా మన మేధావులు,ఉద్యోగులు అందరు ఐక్యమై ఉద్యమాలు చేయకపోతే భవిష్యత్ లో మన జాతి అంతరించి పోతుంది అని అన్నారు. రాజకీయ పార్టీ లలో ఉన్న నాయకులు కూడా మన హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ విగ్రహ దాత సున్నం. వేంకటేశ్వర రావు, ఆదివాసి జె ఏ సి రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్, ఏ ఏస్ పి జిల్లా అధ్యక్షులు సోడి. ముత్తయ్య, ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుష్ట.జోగారావు, ఆదివాసి అడ్వకేట్ మడివి రవి తేజ, వి ఆర్ ఓ ఎం వినయ్ కుమార్, బెతి. ముత్తయ్య, ఎం. చంటి, కె. రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## రైతు భరోసా కేంద్రాల్లో
# ఎరువుల కొరత

- అధిక ధరలకు అమ్మే ఎరువుల షాప్‌ల ముందు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం
- ఎరువులు ఎంఆర్‌పి ధరలకే విక్రయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి
- ఆర్‌బికె కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలి
- ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు ఎరువుల విక్రయం
- సిపిఎం మండల కార్యదర్శి ఐవి




**ఎటపాక నవభూమి న్యూస్ :** రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు కొరత ఉందని, అదే సమయంలో ఎరువుల షాపుల్లో అధిక ధరలకు విక్రయిస్తూ, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి ఐ వి ఒక ప్రకటనలో తెలిపారు. రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అవసరమైన అన్ని ఎరువులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఐ వి కోరారు. అసంపూర్తిగా ఉన్న అన్ని ఆర్బికె కేంద్రాలను త్వరగా ప్రారంభించి, ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. రైతు భరోసా కేంద్రాల్లో ఎరువులు లేకపోవడంతో ప్రైవేట్ ఎరువుల దుకాణాలను ఆశ్రయిస్తే అధిక ధరలకు అమ్ముతున్నారంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఐ వి అన్నారు. ఇదేమని ప్రశ్నించిన రైతులకు ఆర్బికె కేంద్రాల్లో కొనుక్కోమని వ్యాపారులు సలహాలిస్తున్నారు. స్టాక్ లేదని, ఖాతాదారులకే ఇస్తామని చెప్తున్నారని అన్నారు. ఎమ్మార్పీ ధరలకే విక్రయించేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని, లేదంటే రైతులతో కలిసి ఎరువుల షాపుల ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఎరువుల దుకాణాల వద్ద స్టాక్ బోర్డు, ధరల పట్టిక లు ఏర్పాటు చేసేలా, రైతులందరికీ ఎమ్మార్పీ ధరలకే అమ్మేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. గత మూడు సంవత్సరాలుగా వ్యవసాయంతో అప్పుల పాలు అయిన రైతులుకు ఎరువులు అందుబాటులో లేకపోవడం, అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తుండడం తో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఐ వి అన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు.అలాగే ప్రైవేట్ వ్యాపారులు కూడా ఎమ్మార్పీ ధరలకే ఎరువులు అమ్మేలా చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రైతులతో మండల ఎగ్రికల్చర్ ఆఫీసు ముందు కూడా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# రైతు బజార్ ప్రారంభం



**బాపట్ల - నవభూమి :** రైతు ఉత్పత్తులు నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ రైతు బజార్లను ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు బజార్ ను జిల్లా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి రిబ్బన్ కత్తిరించి మంగళవారం ప్రారంభించారు. రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. రైతులు పండించుకున్న పంటలు నేరుగా రైతు బజార్లకు తెచ్చుకుని విక్రయించుకోవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రైతులను ప్రజలు ఆదరించాలని కోరారు.రైతుల సమస్యలు పరిష్కరించడానికి రైతు బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. రైతుల సంక్షేమం కోరుతూ ఇలాంటి చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు తక్కువ ధరలో కూరగాయలు అందించడానికి ఇదొక చక్కని మార్గమన్నారు. గత కొంతకాలంగా మూతపడిన రైతు బజార్లను ప్రభుత్వం పునఃప్రారంభస్తుందని చెప్పారు.రైతు బజార్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. రహదారిపై ఆక్రమణలు, ఆటంకాలు తొలగించామన్నారు. ప్రజలు సహకరించాలని, రైతులను ఆదుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డి డి జాన్సీరాణి, మార్కెటింగ్ శాఖ ఏడి రమేష్ బాబు, ఆ శాఖ డీఈఇ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, రైతు బజార్ పర్యవేక్షణ అధికారి జి. ఫణింద్ర, శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుట్టినరోజు కావడంతో శాసనసభ్యులు నరేంద్ర వర్మ అప్పటికప్పుడే కేక్ తెప్పించి రైతు బజార్ ప్రారంభం అనంతరం పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కేక్ కట్ చేయగా ఎమ్మెల్యే ఆయనకు తినిపించారు.

## పేదల కలెక్టర్‌గా శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారు

**బాపట్ల - నవభూమి :** పేదల కలెక్టర్ గా ఎస్ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్ ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. కలెక్టరేట్ ఆవరణలోని ఎస్ఆర్ శంకరన్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల కలెక్టర్ శంకరన్ నేటి ఐఏఎస్ అధికారులు అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఎస్ ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్ట్ పిసి సాయిబాబు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.హరగోపాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్.చక్రవర్తి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్.రమేష్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్.సుబ్రమణ్యం, ఎపి హెచ్ ఆర్ డి ఐ మాజీ డైరెక్టర్ జనరల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి.చక్రపాణి, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం మనోబంధు ఫౌండేషన్ ఏర్పాటుచేసిన మనోబంధు మొబైల్ వాహనాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జెండా ఊపి ప్రారంభించారు. నిరాశ్రయులై, నిరాధారణకు గురైన మానసిక దివ్యాంగులను పునరావాస కేంద్రాలకు వివాహనం తరలిస్తుందన్నారు. రాష్ట్రస్థాయిలో నడిచే మనో బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలలో పునరావాస కేంద్రాలు ఉన్నాయన్నారు. ఏ ప్రాంతంలోనైనా మానసిక దివ్యాంగులు ఉంటే వారి భవిష్యత్తు కొరకు మంచి వైద్యం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మనో బంధు ఫౌండేషన్ బి. రామకృష్ణమరాజు, సభ్యులు డి.ఇమ్మానియేలు, డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి



# మొబైల్ ఆధార్ క్యాంపులను పరిశీలించిన ఎంపిడిఓ కె.అప్పారావు



**మాడుగుల అక్టోబర్ నవభూమి** మండలం లోని మొబైల్ ఆధార్ క్యాంపులు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి.ఈ నెల 22 నుంచి 25 వరకు నాలుగు రోజులు మండలం లోని ప్రతి పంచాయితీ లో ఈ మొబైల్ ఆధార్ క్యాంపులు నిర్వహిస్తారు.మంగళవారం మండలం లోని మాడుగుల వన్ , ఎం.కోటపాడు , వొమ్మలి , జాలంపల్లి గ్రామాల్లో ఈ క్యాంపులు ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఈ మొబైల్ ఆధార్ క్యాంపు లను మండల ఎంపిడిఓ కె.అప్పారావు సందర్శించి క్యాంపులను పరిశీలించారు.అనంతరం సిబ్బందికి తగు సూచనలు చేస్తూ , సకాలం లో పనులు పూర్తయ్యే విధంగా చొరవ చూపాలని ఆదేశించారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షునిగా శ్రీనివాస రావు నియామకం



**మాడుగుల అక్టోబర్ నవభూమి** రాష్ట్రం లోని ఆర్యవైశ్య అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు గా మాడుగుల కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనాధు శ్రీనివాస రావు నియామకం అయినట్లు మంగళవారం ఆయన తెలిపారు.మాజీ మంత్రి టీజీ వెంకటేష్ ఆధ్వర్యం లో ఈ నెల 21 న శ్రీశైలం లో జరిగిన ఆర్యవైశ్య మహాసభ లో తనను నియమించినట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా అనకాపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుని గా బాధ్యతలు అప్పగించి నందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే జిల్లాలో ఆర్యవైశ్యు ల అభ్యున్నతికి , వారి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# గ్రామ సభలను వినియోగించుకోవాలి.. తాసిల్దార్ సుబ్బారెడ్డి

**గుడిపాడు, అక్టోబర్ 22 ( నవభూమి)** కొరిశపాడు మండలంలోని పి. గుడిపాడు గ్రామంలో మంగళవారం రెవిన్యూ గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుబ్బారెడ్డి పాల్గొని భూ సమస్య ఉన్న రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. గ్రామ సభలో వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించటం జరుగుతుందని తాసిల్దార్ తెలియజేశారు. రిసర్వే లో సమస్యలు ఉన్న ప్రజలు రెవెన్యూ గ్రామసభలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ మహేష్, సీనియర్ అసిస్టెంట్ రవికాంత్, ఆర్ ఐ కృష్ణమోహన్, వీఆర్వో రజిని, సర్పంచ్ ఆదిలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.




## వయోజనులకు విద్యా బోధనతో అక్షరాస్యత శాతం పెంచేలా

# అధికారులు చర్యలు తీసుకోవాలి

◆ జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్

**బాపట్ల – నవభూమి :** వయోజనులకు విద్యా బోధనతో అక్షరాస్యత శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వయోజన విద్యపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని జేసీ చాంబర్లో జరిగింది.నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఉల్లాస్ (జీవన పర్యంతరం విద్య అవకాశాలను అందించడం) కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. అక్షరాస్యత లేని మహిళలను గుర్తించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 15,268 మంది నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఆయాలు, వంటవారు, సహాయకులు, నైట్ వాచ్ మెన్లు, అంగన్వాడి సహాయకులలో గుర్తించి విద్యాభ్యాసం చేయాలన్నారు. ఇదే క్రమంలో విద్యావంతులైన వారిని వాలంటీర్ టీచర్లుగా నియమించాలన్నారు. ప్రతి వాలంటీర్ టీచర్ కు పదిమంది అభ్యాసకులను మ్యాపింగ్ చేసి ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయాలన్నారు. వయోజనులకు ప్రతిరోజు సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాభ్యాసం చేయాలన్నారు. గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ



కేంద్రాలలో విద్యాబాలన జరగాలన్నారు. టీచర్లుగా ఎంపిక చేసిన వాలంటీర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు జరపాలన్నారు. సామాజిక, ఆర్థిక డిజిటల్ అక్షరాస్యత పెంపొందించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో వయోజన విద్య ఉపసంచాలకులు బి.జగన్ మోహన్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ మధుసూదన్ రావు, డిపిఓ ప్రభాకర్, ఐసిడిఎస్ పిడి ఉమా, డి ఎల్ డి వో సువార్త, పర్యవేక్షకులు కె.మనోరంజన్, ఏపిఎం బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంచలనం కలిగించిన బంగారం వ్యాపారి నగదు

# దోపిడీ కేసును చేదించిన పోలీసులు






**బాపట్ల,మేదరమెట్ల,అక్టోబర్ 22 ( నవభూమి)** కొరిశపాడు మండలం గుడిపాడు జాతీయ రహదారి వద్ద ఈనెల 18వ తేదీన జరిగిన దారి దోపిడీని ఎస్పి తుషార్ డూడి సీరియస్ గా తీసుకోవడంతో డి.ఎస్.పి జగదీష్ నాయక్ ఆధ్వర్యంలో అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జున రావు నేతృత్వంలో పోలీసులు 24 గంటల్లో నిందితులను పట్టుకొని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బాపట్లలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ గుంటూరుకు చెందిన స్వరూప్ కుమార్ కు జ్యువలరీ షాప్ నడుపుతున్నట్లు ఈ క్రమంలో అతను చెన్నైలో బంగారం కొనేందుకు తన స్నేహితుడు అయిన డ్రైవర్ శ్రీనివాసరావు వాహనంలో బయలుదేరినట్లు చెప్పారు. ఈ క్రమంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు గుడిపాడు జాతీయ రహదారి వద్దకు వచ్చేసరికి లారీ ను ఆపి స్వరూప్ కుమార్ ను కారులో ఎక్కించుకొని అతని వద్ద నుండి 39,50,000 దోచుకు వెళ్లినట్లు చెప్పారు. ఈ దారి దోపిడీకి దనికొండ వెంకన్న స్వామి అనే డ్రైవర్ పథకం రచించాడని ఎస్పీ చెప్పారు. తన తల్లికి రెండు కిడ్నీలు చెడిపోవడంతో ఆర్థిక ఇబ్బందుల వలన సులువుగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో నేరానికి పాల్పడినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తన ఆలోచనను తన స్నేహితులైన పగడాల మహేష్, టెంటు కార్తీక్, పురేటి శివ శ్రీనివాస రావులకు తెలియజేసినట్లు చెప్పారు. వెంకన్న స్వామి అనే డ్రైవర్ గతంలో వెంకటరమణ ట్రావెల్స్ లో డ్రైవర్ గా పనిచేయడంతో బంగారం వ్యాపారస్తుల గురించి తెలుసని అన్నారు. రాత్రి వేళల్లో ప్రయాణం చేసే బంగారం వ్యాపారుస్తులను బెదిరించి డబ్బు దోచుకోవాలని ఆలోచనతో విజయవాడలో ఒక కారును అద్దెకి తీసుకొని వెంకటరమణ ట్రావెల్స్ కు చెందిన లారీని ఫాలో అయినట్లు ఎస్పి చెప్పారు. లారీలో ఉన్న స్వరూప్ ను బెదిరించి నగదు దోచుకొని పరారైనట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి సాంకేతిక పరిజ్ఞానం, సీసీటీవీ ఫుటేజ్ ల ఆధారంగా ముద్దాయిలను సోమవారం సాయంత్రం మేదరమెట్ల లోని వైద్య జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలియజేశారు. వారి వద్ద నుంచి 39,00,000 లక్షలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పి తుషార్ డూడి వెల్లడించారు. ఈ కేసులో పురోగతి కనపరిచి ముద్దాయిలను పట్టుకున్న అద్దంకి రూరల్ సర్కిల్ సిఐ మల్లికార్జునరావు, మెదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ, కొరిసపాడు ఎస్సై సురేష్, పంగులూరు ఎస్సై వినోద్ బాబు, మేదరమెట్ల ఏఎస్ఐ మహమ్మద్, హెడ్ కానిస్టేబుల్ తిరుపాల్ రెడ్డి, కానిస్టేబుల్ లు రమేష్ బాబు, అశోక్, అంకమ్మరావు, సురేష్, హొంగార్డ్ ప్రభాకర్, సర్కిల్ డ్రైవర్ శ్రీనివాస యాదవ్ లను ఎస్పీ అభినందించి వారికి రివార్డులను అందజేశారు.

